క్లుప్తంగా

రైస్‌మిల్లు నిర్వాహకుడి రిమాండ్

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల సమీపంలో ఉన్న మణికంఠ రైస్‌మిల్లు యజమాని జూలూరి మోహన్‌రావు, నిర్వాహకుడు కాకుమాను అంకారావులపై 420, 384 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అందులో అంకారావును రిమాండ్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ఇటీవల వడిచర్ల ఐకేపీ కొనుగోలు కేంద్రంలో 317 క్వింటాళ్ల ధాన్యం తీసుకెళ్లగా అందులో క్వింటాల్‌కు కిలో తరుగు తీయాల్సి ఉండగా ఐదు కిలోలు తీసి 298 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. ఈ విషయంపై ఐకేపీ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి రిమాండ్ చేశారు.

'ప్రైవేట్'లో ఫీజుల దోపిడీని నియంత్రించాలి



రఘునాథపల్లి: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని పూర్తిగా నియంత్రించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నిడిగొండలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి పాదల లవకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత ఆలోచనలు విరమించుకోవాలన్నారు. పాఠశాలల్లో రెగ్యులర్ స్కావెంజర్లను నియమించాలని, విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజేష్, రాజు, కళ్యాణ్‌రామ్, అజయ్, జశ్వంత్, సంజయ్ పాల్గొన్నారు.

జీపీని సందర్శించిన డీపీఓ



జఫర్‌గఢ్: స్థానిక మేజర్ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం జీపీ నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. కాగా డీపీఓ జఫర్‌గఢ్‌కు వచ్చిన విషయం తెలుసుకున్న జీపీ కార్మికులు సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా వచ్చి డీపీఓకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తానని డీపీఓ తెలిపారు.

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



దేవరుప్పుల : మారుమూల పల్లెలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి అన్నారు. శుక్రవారం మండలంలోని మాదాపురం రెవన్యూ పరిధి దుబ్బతండాలో పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి కాముకుడు సర్పంచ్ నర్సింహ్మానాయక్ అకాల మరణంపై చింతిస్తూ ఆయన ఆశించిన ఆశయాలకు అనుగుణంగా మంత్రి దయాకర్‌రావు సహకారంతో మిగులు పనులు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ బానోతు విజయ బాలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు లాకావత్ కిషన్, యాకు, జవహర్, కిషన్, వెంకటేష్, సుధాకర్, వెంకన్న, గోపీక్రిష్ణ, సక్రూ, దేవా, శాంత, కోటి, మాలీ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి



కొడకండ్ల : తాటి చెట్టుపై నుంచి కిందపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన చెరుకు సైదులు(45) రోజువారి మాదిరిగానే కల్లు గీసేందుకు పాలకొండ శివారులోని తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చుట్టుపక్కల ఉన్న వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ప్రమాదస్థలికి వచ్చారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

హక్కులు సాధించేంత వరకూ కొనసాగిస్తాం

- సీఐటీయు జిల్లా అధ్యక్షుడు వెంకన్న
- తొమ్మిదో రోజుకు చేరిన కార్మికుల సమ్మె



దేవరుప్పుల : ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

దేవరుప్పుల : తమ న్యాయపరమైన హక్కులు సాధించేంత వరకూ సమ్మె కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ ఉద్యోగుల, కార్మికుల (సీఐటీయు) సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద 9వ రోజు దీక్ష అనంతరం ఎంపీపీ బస్వ సావిత్రికి కార్మికుల హామీల అమలు, అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు, ప్రధాన కార్యదర్శి సంఘీ కరుణాకర్, ఉపాధ్యక్షులు సోమయ్య, కొంగరి సుధాకర్, రమేశ్, సహాయ కార్యదర్శి, శంకర్, రమేష్, భాషిపాక ఎల్లయ్య, లక్ష్మి, కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

జనగామ రూరల్: జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.27 వేలు ఇవ్వాలని తక్షణం మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

నర్మెట : సమస్యల పరిష్కారానికి వినతి పత్రం జెడ్పీటీసీ శ్రీనివాస్‌కు అందజేశారు. జేఏసీ నాయకులు సిద్దులు, రమేష్, కృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

చిల్పూరు : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 9 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి పైస రాములు డిమాండ్ చేశారు.

కొడకండ్ల : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, యాకన్న, వెంకన్న, శ్రీనివాసచారి, ఎల్లమ్మ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో చేస్తున్న సమ్మెలో జీపీ కార్మికులు కుంభం రాజు, బోసు రాజు, గుర్రం లాజర్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ సిబ్బంది సమ్మెను చేపట్టారు. కార్యక్రమంలో ఉద్యోగులు రాజు, ప్రభాకర్, అశోక్, పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ రడపాక సుదర్శన్‌కు అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు ఓరగంటి రాజు, ప్రధానకార్యదర్శి ఠాకూర్ వివేక్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జయశ్రీకి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వినతిపత్రం అందజే శారు. సమస్యలను ఎమ్మెల్యే రాజయ్యకు విన్నవించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె చెప్పారు.



జనగామ రూరల్ : మాట్లాడుతున్న కనకారెడ్డి



కొడకండ్ల : కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు



స్టేషన్‌ఘన్‌పూర్ : సమ్మెలో పాల్గొన్న కార్మికులు



లింగాలఘణపురం: ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం

చిల్పూరు: గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని సర్పంచ్ అరూరి ప్రణీతప్రదీప్ అన్నారు. మండలంలోని వంగాలపల్లిలో శుక్రవారం బాలవికాస ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ ఆసుపత్రి వైద్యులచే గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయగా సర్పంచ్ ప్రారంభించారు. శిబిరం 200 మందికి ఆరోగ్య ప రీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. సమావేశంలో డాక్టర్ సింధు, సిబ్బంది శౌరీలు, అనిత, స్వప్న, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు అర్కాల ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆయా సంఘాల బాధ్యులు

బచ్చన్నపేట : ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉన్న ఎన్‌పీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పలు సంఘాల బాధ్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఈ ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఈ నెల 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే యూఎస్‌పీసీ సదస్సును జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పలు సంఘాల బాధ్యులు బందారపు లక్ష్మయ్య, నీలం వేణు, కృష్ణమూర్తి, యాదయ్య, అంకుషావళి, శ్రీనివాస్, యాకస్వామి, నరేందర్, వీర్యానాయక్, యాదగిరి పలువురు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి. వెంకటనర్సయ్య కోరారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విధించిన ఉత్తర్వులను ఎంతఃఓ అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మండలంలో 8 మూతపడిన పాఠశాలల్లో విద్యార్థులు లేక ఉపాధ్యాయులు ఖాళీగా ఉంటున్నారని అన్నారు.

కుంటను పరిశీలించిన అధికారులు

లింగాలఘణపురం : మండలంలోని నెల్లుట్లలో సమీప రైతుల ఆక్రమణకు గురైన ఎర్రకుంటను శుక్రవారం రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. సర్వే నంబర్ 157లో 43.08 ఎకరాల విస్తీర్ణంలో ఎర్రకుంట ఉండగా అందులో సగానికిపైగా సమీప రైతులు ఆక్రమించి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఈ విషయంపై శుక్రవారం సాక్షిలో 'ఆక్రమణకు గురవుతున్న ఎర్రకుంట' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి నీటిపారుదల శాఖ డీఈ రవికుమార్, తహసీల్దార్ వినయలత స్పందించి కుంటను పరిశీలించారు. డీఐ నూకరాజు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, సర్వేయర్ సంపత్‌లతో మాట్లాడి ఎర్రకుంట విస్తీర్ణం చుట్టూ హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీరితో పాటు నీటిపారుదల శాఖ ఏఈలు లక్ష్మణ్, రాజు ఉన్నారు.



ఎర్రకుంటను పరిశీలిస్తున్న డీఈ రవికుమార్

ఈ సందర్భంగా డీఈ, డీఐ మాట్లాడుతూ రెండు రోజుల్లో ఆక్రమణకు గురైన కుంట భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

దేవరుప్పుల : సీజనల్ వ్యాధులపై ఆరోగ్యశాఖ యంత్రాంగం అప్రమత్త చర్యలు చేపట్టాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో జన ఆరోగ్యసమితి సమావేశానికి మండల వైద్యాధికారిణి పూజిత అధ్యక్షత వహించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఆయా గ్రామాల్లో సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలో మంజూరైన ఏడు పల్లె దవా ఖానాల ఏర్పాటు, వైద్యుల నియామకంపై చర్చించారు. మౌలిక వసతుల మెరుగుకోసం మంత్రి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరీకి కృషి చేస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి, ఎంపీడీఓ టి.సురేష్‌కుమార్, సర్పంచ్ ఈదునూరి రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్లు భాగ్యమ్మ, సంపూర్ణ పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో సమీక్షిస్తున్న ఎంపీపీ సావిత్రి

17నుంచి నియోజకవర్గంలో లైసెన్స్ మేళా

కొడకండ్ల : పాలకుర్తి నియోజకవర్గంలోని అర్హులైన వారికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి ఈ మేళా ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి 31 వరకు ఈ మేళా నిర్వహించడం జరుగుతుందని అర్హులైన వారు ఆధార్, పాన్ కార్డులు, పదో తరగతి సర్టిఫికెట్, రెండు ఫొటోలతో పాలకుర్తిలోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 94921 17250, 89770 03014 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు పనస రాజు గౌడ్, రణధీర్, శోభన్, అశోక్, సందీప్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : నియోజకవర్గ ప్రజలకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈనెల 17 నుంచి 31 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం ఆయన ఒక ప్రకటనలో 18 నుండి ప్రతి ఒక్కరికి ఉచిత డ్రైవింగ్ లైసెన్సు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాల కోసం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, పెదవంగర, తొర్రూరు మండల పార్టీ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌గౌడ్

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామ మాజీ సర్పంచ్ అంగిడి కళమ్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుమారుడు రవి 2003-04లో 10వ తరగతి చదివాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, మిత్ర బృందం శుక్రవారం సాయంత్రం రూ.16వేలు ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అందజేసిన వారిలో ఊరడి శ్రీనివాస్, తాళ్లపల్లి క్రాంతికుమార్, మట్యాడ కమలాకర్, దుబ్బాక రంజిత్, ఇల్లందుల మహేష్, సంగి రమేష్, జక్కుల మధుకర్, మచ్చ రాజు ఉన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్ర బృందం

గుండెపోటుతో బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడి మృతి



క్రాంతికుమార్ (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని రామరాయనిబంగ్లా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఇల్లందుల క్రాంతికుమార్ (30) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. రాత్రి ఛాతిలో నొప్పి వస్తుందని పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే క్రాంతికుమార్‌ను జనగామలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లుగా వైద్యులు నిర్ధారించారు. శుక్రవారం సర్పంచ్ బక్క యాదగిరి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పంచాయతీ కార్యదర్శి బస్వరాజ్ మౌనిక, ఉపసర్పంచ్ మారబోయిన మమతసుధీర్, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

భాగల్లులో జీపీ కార్మికుడు..



గట్టయ్య (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లుకు గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు, వాటర్‌మన్ ఆసారపు గట్టయ్య(36) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య రజిత, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పోగుల సారంగపాణి, ఎంపీటీసీ కనకం స్వరూపగణేష్, పంచాయతీ కార్యదర్శి అశ్విన్‌రెడ్డి తదితరులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

గట్టయ్య మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని జీపీ కార్మికుల సంఘం మండల నాయకులు గుర్రం లాజర్, రావుల జగన్నాథం, కుంభం రాజు అన్నారు. విషయం తెలుసుకున్న కార్మికులు ఛాగల్లులో మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సలీమ్, బాలనర్సు, చిరంజీవి, వెంకటయ్య, బోసు రాజు, కుమార్, స్వామి, శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన డీసీపీ,బీఆర్‌ఎస్ నేతలు




జనగామ : మంత్రి ఎర్రబెల్లిని కలిసిన డీసీపీ, బీఆర్‌ఎస్ నాయకులు



లింగాలఘణపురం : కేటీఆర్‌ను కలిసిన చేవెళ్ల సంపత్

జనగామ: అమెరికా పర్యటన ముగించుకొని తెలంగాణకు వచ్చిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో డీసీపీ పి.సీతారాం మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు ఉన్నారు.

లింగాలఘణపురం: కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ చేవెళ్లి సంపత్ జన్మదిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

దేవరుప్పుల : విదేశీ పర్యటనను ముగించుకొని స్వదేశానికి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మండల బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం వేర్వేరుగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నల్లకుంట సర్పంచ్ రాజన్న, కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ మైదం జోగేశ్వర్, మాజీ ఎంపీటీసీ రామ్‌సింగ్, బీఆర్‌ఎస్ మండల నాయకులు వీరారెడ్డి అశోక్‌రెడ్డి, రాజు, భాషిపాక సోమయ్య ఉన్నారు.

దళితుల అభివృద్ధిని విస్మరిస్తున్న కేసీఆర్



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధిని పూర్తిస్థాయిలో విస్మరిస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్ అన్నారు. దళితుల సంక్షేమంపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షకు నిరసనగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేవలం అంకెల్లో చూపిస్తుందని, ఆచరణలో మాత్రం పాటించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, శ్రావణ్, అరుణ్, సాయిచరణ్, గంటె ఉపేందర్, శ్రీనివాస్, సునీల్, శ్రీధర్, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సన్మానానికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు

బచ్చన్నపేట : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వ్యాసపౌర్ణమిని పురస్కరించుకొని చేయబోయే సన్మానానికి పలువురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు ఆ సంఘ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పృధ్వీరాజ్ (కట్కూర్), శర్మలత (కొడవటూర్), అంబదాస్ (కొన్నె) ఎంపికయ్యారని వీరికి సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

గుంజేడు ముసలమ్మ జాతర

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు గ్రామంలో గుంజేడు ముసలమ్మ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా గ్రామంలోని అన్నివర్గాల ప్రజలు నైవేద్యంతో కూడిన బోనాలతో డప్పుచప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ దేవాలయానికి చేరుకొని గుంజేడు ముసలమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, సర్పంచ్ మోత్కురి రవీంద్రాచారి, ఎంపీటీసీ మేరుగు మాధవి, రైతు కోఆర్డినేటర్ సింగరం కుమార్ పాల్గొన్నారు.



జాతరలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు